# సాక్షి
## శ్రీసత్యసాయి జిల్లా
ఆదివారం । 22 । సెప్టెంబర్ । 2024





**టమాట కిలో రూ.40**

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో శనివారం కిలో టమాట గరిష్టంగా రూ.40 పలికింది. మార్కెట్‌కు 2,550 టన్నుల టమాట అమ్మకానికి వచ్చింది.



**తెల్లబంగారు లోకం**

విత్తన పత్తికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. దీంతో మడకశిర నియోజకవర్గ రైతులు విత్తన పత్తిని జోరుగా సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. 8లో

గరిష్ఠం/కనిష్ఠం
36.3°/22.8°

జిల్లా పరిధిలో శనివారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమైంది. గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో నైరుతి దిశగా గాలి వీచింది.

## న్యూస్‌రీల్

### పనిభారం మాపై.. పనిచేయని వారికి జీతాలా?

- కలెక్టర్ ఎదుట వాపోయిన మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న పారిశుధ్య కార్మికుడు నరసింహులు

**ప్రశాంతి నిలయం:** ''పుట్టపర్తి మున్సిపాలిటీలోని కొందరు అధికారులు పారిశుధ్య కార్మికులను తమ సొంత పనుల కోసం వాడుకుంటున్నారు. సదరు కార్మికులు చేయాల్సిన పనులనూ మాతో చేయిస్తూ పనిభారం మోపుతున్నారు'' అని పుట్టపర్తి మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు కలెక్టర్ టీఎస్ చేతన్ ఎదుట వాపోయారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టరేట్‌లో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు... అక్కడే ఉన్న కలెక్టర్ ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుడు కె.నరసింహులు మాట్లాడుతూ, పుట్టపర్తి పట్టణ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు 35 మంది కార్మికులు ఉన్నారని, అయితే ఇందులో 24 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, మిగిలిన వారు కమిషనర్, మున్సిపల్ అధికారుల వద్ద పని చేస్తున్నారన్నారు. దీంతో ఉన్నవారిపై తీవ్రమైన పనిభారం పడుతోందన్నారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ టీఎస్ చేతన్...మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### 24న మెగా జాబ్ మేళా



**కదిరి అర్బన్:** స్థానిక ఎస్వీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాలో 10కిపైగా కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగి, పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసిన వారు జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. అభ్యర్థులు బయోడేటాతో పాటు విద్యార్హతలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకు రావాలన్నారు. పూర్తి వివరాలకు 9390176421 నంబరులో సంప్రదించాలని సూచించారు.

### ప్రశాంతంగా వీఆర్వోల బదిలీల కౌన్సెలింగ్

**ప్రశాంతి నిలయం:** జిల్లాలోని గ్రేడ్–2 వీఆర్వోల బదిలీకి శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. 126 మంది దరఖాస్తు చేసుకోగా వారి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించినట్లు డీఆర్‌ఓ కొండయ్య తెలిపారు. సోమవారం బదిలీ ఉత్తర్వులు ఇస్తామని వెల్లడించారు.

# పల్లెకు ఫీవర్

పారిశుధ్య లోపం..ఎటు చూసినా మురుగునీరు..ఫాగింగ్ కూడా చేయించలేని దుస్థితి. ఫలితంగా దోమలు వ్యాప్తి చెంది పల్లెలకు జ్వరమొచ్చింది. ఏ గ్రామానికి వెళ్లినా...ఏ ఆస్పత్రిలో చూసినా జ్వరపీడితులే కనిపిస్తున్నారు. బాధితుల్లో చిన్నారులు ఎక్కువగా ఉండటం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది.

**మంచంపట్టిన గ్రామాలు!**

- చాపకింద నీరులా ప్రబలుతున్న వైరల్ జ్వరాలు
- ముందస్తు చర్యల్లో కూటమి సర్కారు విఫలం
- సాధారణ జ్వరాలకే తగ్గిపోతున్న ప్లేట్‌లెట్లు
- దోమల స్వైరవిహారం, పారిశుధ్య లోపంతో చేయిదాటుతున్న పరిస్థితి
- జ్వరబాధితులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు



వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ హిందూపురం ఆస్పత్రి జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారులు

సాక్షి, పుట్టపర్తి

జిల్లాలోని ఏ ఆస్పత్రి చూసినా జ్వరపీడితులతో కిటకిటలాడుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులతో నిండిపోతున్నాయి. పారిశుధ్య నిర్వహణ లోపం కారణంగా దోమలు వ్యాప్తి చెంది జనం జ్వరాల బారిన పడుతున్నారు. రెండు, మూడు రోజులైనా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు పరీక్షలు చేయిస్తున్నారు. అయితే వ్యాధి నిర్ధారణ ఆలస్యమవుతున్న కారణంగా చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితి విషమిస్తోంది. పేరుకు జ్వరమే అయినా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారి పరిస్థితి చేయి దాటిపోతోంది. ఆ సమయంలో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తుండగా..అక్కడి వైద్యులు భారీగా దండుకుంటున్నారు.

**దోమల వ్యాప్తితోనే..**

పల్లె, పట్టణం తేడా లేదు... చీకటి పడితే చాలు ప్రతి చోటా దోమల బెడద ఎక్కువైంది. పారిశుధ్య చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. కనీసం ఫాగింగ్ కూడా చేపట్టకపోవడంతో దోమ కాట్లతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఎక్కడ పడితే అక్కడ వర్షపు నీరు, మురుగునీరు నిలిచి.. దోమలకు ఆవాసాలుగా మారాయి.

**పెరుగుతున్న తాకిడి..**

ఒకట్రెండు రోజులైనా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు బాధితులకు మలేరియా, డెంగీ, టైఫాయిడ్ పరీక్షలు చేయిస్తున్నారు. కానీ చాలావరకు సాధారణ జ్వరాలు సోకినట్లు నిర్ధారణ అవుతోంది. రక్త పరీక్షలు చేసిన వారిలో దాదాపు 70 శాతం కేసులు వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు తేలింది. ఫలితంగా ఒకట్రెండు రోజులకు సరిపడా మందులు ఇచ్చి ఇంటికి పంపిస్తున్నారు. వైరల్ ఫీవర్ కారణంగా ఆస్పత్రులకు రోగుల తాకిడి పెరిగింది.

**కలుషిత నీరూ కారణమే?**

తాగునీరు కలుషితం కావడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. మరోవైపు అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా ప్రైవేటు వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. వ్యాపారమే లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మినరల్ పేరుతో జనరల్ వాటర్‌నే సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. ఇటీవల పుట్టపర్తిలోని జెండా వేపమాను వీధిలో ఓ వాటర్ ప్లాంట్ తనిఖీ చేసిన అధికారులు ప్రమాణాలు పాటించడం లేదని తేలడంతో దాన్ని సీజ్ చేశారు.

**పిల్లలపై ప్రభావం ఎక్కువే..**

జ్వరపీడితుల్లో 40 శాతం మంది పదేళ్లలోపు చిన్నారులు ఉంటున్నారు. ఉన్నఫళంగా శరీరం వేడెక్కడం, వణుకు పుట్టడం, నీరసం, కాళ్ల నొప్పులు, గొంతు నొప్పి ఉంటోందని చిన్నారులు చెబుతున్నారు. దీంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురై.. వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్తున్నారు. మూడు, నాలుగు రోజులైనా జ్వరం తగ్గకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు ఇష్టానుసారం టెస్టులు చేస్తూ అందిన కాడికి దోచేస్తున్నారు.



ధర్మవరం ప్రభుత్వాస్పత్రి జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న జ్వర పీడితులు, ఇక్కడ పడకలు సరిపోకపోగా కొందరు ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరారు.



కదిరి ఆస్పత్రి వద్ద ఓపీ కోసం క్యూలో ఉన్న ప్రజలు. ఇటీవల ఆస్పత్రిలో ఓపీ రెండు రెట్లు పెరిగినట్లు వైద్యులు చెబుతున్నారు.



జ్వరంతో మడకశిర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జనం. ఇటీవల జ్వరపీడితుల సంఖ్య బాగా పెరిగిందని వైద్యులు చెబుతున్నారు.



పెనుకొండ ఆస్పత్రిలో వైద్య పరీక్ష చేయించుకునేందుకు వేచి చూస్తున్న జనం. దాదాపుగా అందరూ జ్వరపీడితులే

### డెంగీతో చిన్నారి మృతి



అక్షయ (ఫైల్)

**అమరాపురం:** మండల పరిధిలోని కే.శివరం గ్రామానికి చెందిన రంగస్వామి కుమార్తె అక్షయ (6) డెంగీతో మృతి చెందింది. కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న అక్షయ మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. దీంతో తండ్రి రంగస్వామి పాపను ఈ నెల 20వ తేదీన(శుక్రవారం) హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు డెంగీగా నిర్ధారించారు. దీంతో రంగస్వామి వెంటనే కూతురిని తొలుత కర్ణాటకలోని శిర ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లాడు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో శుక్రవారమే బెంగళూరులోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అయినా ఫలితం లేకపోవడంతో అక్షయ శుక్రవారం రాత్రి మృతి చెందింది. శనివారం అక్షయ మృతదేహాన్ని స్వగ్రామం కే.శివరం గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు జెడ్పీటీసీ స్వారక్క ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి తదితరులు అక్షయ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### జాగ్రత్తలు అవసరం



వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. గత ఆగస్టు నుంచి విష జ్వరాలతో బాధపడుతూ ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. బాధితుల్లో చిన్నారులు ఎక్కువ మంది ఉంటున్నారు. ప్రతి ఒక్కరికీ సకాలంలో మెరుగైన వైద్యం అందజేస్తున్నాం. ప్రజలు కూడా రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

– డాక్టర్ దివాకర్, మడకశిర ఆస్పత్రి

# ఉద్యమంలా 'స్వచ్ఛతా హీ సేవ'



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

- కలెక్టర్ టీఎస్ చేతన్

**ప్రశాంతి నిలయం:** జిల్లాలో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాలు ఉద్యమంలా నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. ప్రజలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు శనివారం కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులతో కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేదీ వరకూ నిర్వహిస్తామన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలోనూ కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇకపై ప్రతి నెలా ఒక రోజు కలెక్టరేట్‌లో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఆర్‌ఓ కొండయ్య, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట

- వందరోజుల పాలనలో ఆయన చేసింది శూన్యం
- ఆ విషయం చెప్పలేకే 'లడ్డూ' పేరుతో నీచ రాజకీయం
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

**పెనుకొండ:** ''మోసం.. వెన్నుపోటు..డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట. తన వందరోజుల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం. దానినుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే తిరుమల 'లడ్డూ' వివాదాన్ని తెరపైకి తెచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా తమది మంచి ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ జనం మాత్రం ఇది 'ముంచే' ప్రభుత్వం అంటున్నారు' అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం ఆమె పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వందరోజుల పాలన గురించి ప్రెస్‌మీట్ పెట్టిన చంద్రబాబు... ప్రజలకు చెప్పేందుకు ఏమీలేక తిరుమల లడ్డూలో వాడే నెయ్యి గురించి మాట్లాడారన్నారు. గత జూన్, జూలైలో వచ్చిన ఒక రిపోర్ట్ తీసుకుని సెప్టెంబర్‌లో ఎందుకు మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలన్నారు. తిరుమలకు నెయ్యి సరఫరా చేసేందుకు జాతీయ స్థాయిలో టెండర్లు పిలుస్తారని, సదరు కంపెనీకి ఉన్న అనుభవం, సరఫరా చేసే నెయ్యి నాణ్యతను పరిశీలించాకే టెండరు ఖరారు చేస్తారన్నారు. ఆ తర్వాత కూడా కంటెయినర్‌ను మూడు దశల్లో పరీక్షలు నిర్వహించి..నాణ్యతపై సంతృప్తి చెందితేనే అనుమతి ఇస్తారన్నారు. ఇంత పకడ్బందీ చర్యలు తీసుకున్నా.. లడ్డూ కోసం వాడే నెయ్యి గురించి చంద్రబాబు మాట్లాడడం బాధాకరన్నారు.

**పెనుకొండ అభివృద్ధి శూన్యం..**

కూటమి సర్కార్ అధికారం చేపట్టి వంద రోజులు దాటినా పెనుకొండ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉషశ్రీచరణ్ ధ్వజమెత్తారు. పెనుకొండ నుంచి గెలిచి మంత్రిగా ఉన్న సవిత ఈప్రాంత అభివృద్ధిపై కనీస చర్యలు తీసుకోలేదన్నారు. పైగా వైఎస్సార్ సీపీ హయాంలో రూ. 475 కోట్లతో ప్రారంభించిన మెడికల్ ఆస్పత్రి, సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులనూ నిలిపివేశారని మండిపడ్డారు. దీనిపై మంత్రి సవిత ఈప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి



సునీత(ఫైల్)



ఘటనా స్థలం వద్ద గుమిగూడిన జనం



మనవరాలిని చూసి రోదిస్తున్న మృతురాలి తల్లి రామక్క

- భర్తే కొట్టి చంపాడని మృతురాలి తల్లి, బంధువుల ఆరోపణ

**చెన్నేకొత్తపల్లి:** అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చెన్నేకొత్తపల్లిలో చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల మేరకు.. చెన్నేకొత్తపల్లికి చెందిన ఎరుకల శంకర్‌కు, పుట్టపర్తి మండలం కొట్లపల్లి గ్రామానికి చెందిన రామక్క కుమార్తె సునీత(35)తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమార్తె పావని సంతానం. కొంతకాలంగా దంపతుల మధ్య ఘర్షణలు తలెత్తగా సునీత పుట్టింటికి వెళ్లింది. దీంతో శంకర్ మరో మహిళతో సంబంధం పెట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న సునీత తల్లి, బంధువులు ఇటీవల శంకర్ ఇంటి వద్దకు వచ్చి భార్య ఉండగా, మరొకరితో ఎలా కలిసి ఉంటున్నావని గొడవపడ్డారు. విషయం చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లడంతో పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పి పంపారు. పోలీసుల సమక్షంలోనే శంకర్ తన భార్యను తానే చూసుకుంటానని చెప్పాడు. వారం రోజుల క్రితం భార్య సునీతను తీసుకువచ్చి తన సొంత ఇంటిలో ఉంచాడు. మరో ఇంటిని అద్దెకు తీసుకుని అప్పటికే తనతో కలిసి ఉంటున్న మహిళతో ఉంటున్నాడు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం సునీత తల్లి రామక్కకు ఫోన్ చేసిన శంకర్ 'మీ కుమార్తె హార్ట్ ఎటాక్‌తో మృతి చెందింది' అని తెలిపాడు. దీంతో హుటాహుటిన చెన్నేకొత్తపల్లికి వచ్చిన రామక్క నిర్జీవంగా ఉన్న కుమార్తె సునీతను చూసి కన్నీరుమున్నీరైంది. ''భర్తను వదిలి వచ్చి ఉంటే నేనే పోషించుకొనేదాన్ని కద తల్లీ'' అంటూ విలపించిన తీరు చూసి అక్కడున్న వారంతా కన్నీళ్లు పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతురాలి తల్లి రామక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శంకర్‌ను అదుపులోనికి తీసుకున్నారు. సునీత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# దంచికొట్టారు!

- దులీప్ ట్రోఫీ మ్యాచుల్లో మూడో రోజూ రెచ్చిపోయిన బ్యాటర్లు
- వికెట్లు తీసేందుకు బౌలర్ల ఆపసోపాలు
- సెంచరీకి చేరువలో తెలుగు తేజం రిక్కీ భుయి
- అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్న శ్రేయస్ అయ్యర్, పరాగ్, రావత్



ఇండియా–బీ, ఇండియా–డీ మధ్య జరుగుతున్న మ్యాచ్



90 పరుగులతో అజేయంగా నిలిచిన రికీ భుయి

**అనంతపురం:** దులీప్ ట్రోఫీ చివరి రౌండ్ మ్యాచుల్లో మూడు రోజూ బ్యాటర్ల హవా కొనసాగింది. బ్యాటింగ్‌కు స్వర్గధామంగా మారిన ఆర్డీటీ క్రీడా గ్రామంలో దంచికొట్టారు. వీరి వీరవిహారంతో బౌలర్లకు చుక్కలు కనిపించాయి.

**రెండో సెంచరీకి చేరువలో రికీ భుయి..**

ఇండియా–బీ, ఇండియా–డీ మ్యాచ్‌లో శనివారం ఇండియా–డీ జట్టు ఆటగాడు రికీ భుయి ఆకట్టుకున్నాడు. వేగంగా పరుగులు చేసి సెంచరీకి చేరువయ్యాడు. మరో 10 పరుగులు చేస్తే భుయి సెంచరీ పూర్తి కానుంది. మరోవైపు ఇండియా–డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అర్ధసెంచరీ చేశాడు. అంతకు ముందు ఇండియా–బీ జట్టులో ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అర్ధ సెంచరీ సాధించాడు.

**రికీ భుయి– శ్రేయస్ కీలక భాగస్వామ్యం..**

రెండో ఇన్నింగ్స్‌లో రికీ భుయి– శ్రేయస్ కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. వన్‌డౌన్‌లో వచ్చిన ఆంధ్రా కుర్రాడు రికీ భుయి చూడచక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించాడు. 87 బంతుల్లోనే 10 ఫోర్లు, 3 భారీ సిక్సర్లతో 90 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రిక్కీ భుయికి తోడుగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 50 (7 ఫోర్లు, ఒక సిక్సర్) , సంజు శాంసన్ 45 ( 5 ఫోర్లు, రెండు సిక్సర్లు) రాణించారు. దేవదత్ పడిక్కల్ 3, శ్రీకర్ భరత్ 2 పరుగులతో నిరాశ పరిచారు. దీంతో ఆట ముగిసే సమయానికి ఇండియా–డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. ఇండియా–బీ బౌలర్లు ముకేష్ కుమార్ 3, నవదీప్ సైనీ 2 వికెట్లు తీసుకున్నారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 210/6 తో ప్రారంభించిన ఇండియా బీ.. 282 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులో వాషింగ్టన్ సుందర్ 82 ( 7 ఫోర్లు, 1 సిక్సర్) పరుగులు సాధించాడు. ఇండియా–డీ జట్టు బౌలర్లలో సౌరభ్‌కుమార్ 5, అర్షదీప్‌సింగ్ 3, ఆదిత్య థాక్రే 2 వికెట్లు తీసుకున్నారు. ప్రస్తుతం ఇండియా –డీ జట్టు 311 పరుగుల ఆధిక్యతతో ఉంది.

**ఆకట్టుకున్న పరాగ్, రావత్**

ఇండియా–ఏ, ఇండియా– సీ మధ్య మ్యాచ్‌లోనూ బ్యాటర్లు సత్తా చాటారు. ఇండియా –ఏ క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్ రావత్ అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నారు. రియాన్ పరాగ్ 101 బంతుల్లో 73 (5 ఫోర్లు, ఒక సిక్సర్), శాశ్వత్ రావత్ 67 బంతుల్లో 53 పరుగులు (4 ఫోర్లు, ఒక సిక్సర్), కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 34, కుమార కుషగ్ర 40 పరుగులు సాధించారు. ఇండియా– ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది. ఇండియా–సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంభోజ్, గౌరవ్‌కుమార్, మనవ్ సుతార్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌ను ఓవర్‌నైట్ స్కోరు 216/7తో ప్రారంభించిన ఇండియా–సీ జట్టు.. 71 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయింది. అభిషేక్ పోరెల్ 82 పరుగులు చేశాడు. ఇండియా–ఏ బౌలర్లు అవేష్ ఖాన్, అకీబ్‌ఖాన్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు. ప్రస్తుతం ఇండియా–ఏ జట్టు 333 పరుగుల ఆధిక్యంలో ఉంది. మ్యాచ్‌ను కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, మాంఛో ఫెర్రర్ వీక్షించారు.

## క్లుప్తంగా

### మహిళ ప్రాణం కాపాడిన పోలీసులు



ట్రాక్ వద్ద నుంచి మహిళను పక్కకు తీసుకొస్తున్న పోలీసులు

హిందూపురం అర్బన్: ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమైన మహిళను పోలీసులు సకాలంలో కాపాడారు. 'డయల్ 100' సమాచారంతో ఆమె ప్రాణం నిలిచింది. అనంతపురం పాతవూరు కాలనీలో నివాసం ఉంటున్న వీరాచారి భార్య శాంత కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది నాలుగు రోజుల క్రితం హిందూపురంలోని సిల్క్ కాలనీలో గల బంధువుల ఇంటికి వచ్చింది. శనివారం సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కకు వెళ్లి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమైంది. గమనించిన వ్యక్తులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సీఐ అబ్దుల్ కరీం సిబ్బందిని అక్కడికి పంపారు. వారు శాంత ప్రాణాలు కాపాడి స్టేషన్‌కు తీసుకు వచ్చారు. సమస్య వచ్చినపుడు పరిష్కారానికి ఆలోచన చేయాలే కానీ ఆత్మహత్యకు ప్రయత్నించరాదని కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పిలిపించి ఆమెను అప్పగించారు. నిండు ప్రాణాన్ని కాపాడిన టూటౌన్ సీఐ అబ్దుల్‌కరీం, సిబ్బంది మోతీలాల్ నాయక్, శ్రీరాములును ఎస్పీ రత్న అభినందించారు.

### నేడు ప్రైవేట్ పాఠశాలల సంఘం సమావేశం

అనంతపురం ఎడ్యుకేషన్: ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం (ఏడీపీఎస్ఏ) సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం నిర్వహించనున్నారు. అనంతపురంలోని సంగమేష్‌నగర్‌లో గల ఓ ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహించే సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు హాజరవుతారని జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సీఆర్ఓ రవిచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా నూతన కమిటీలను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించనున్నటు తెలిపారు. సమావేశానికి ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

# తెల్ల బంగారు లోకం..

తెల్లబంగారంగా పిలిచే పత్తి సాగు రైతుకు లాభదాయకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ – కర్ణాటక సరిహద్దున గల నియోజకవర్గాల్లో ఈ పంట జోరుగా సాగవుతోంది. పెట్టుబడికి మూడింతల మేర ఆదాయం సమకూరుతుండటంతో రైతులు పంట సాగుకు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు.

- సరిహద్దు నియోజకవర్గాల్లో జోరుగా విత్తన పత్తి సాగు
- గణనీయమైన దిగుబడులతో రైతులకు ఆదాయం
- ఉపాధి పొందుతున్న వేలాది మంది కూలీలు



అమరాపురం మండలం ఉప్పార్లపల్లిలో విత్తన పత్తి సాగు చేసిన దృశ్యం



రైతులు పండించిన విత్తన పత్తి

| | |
|---|---|
| పత్తి విత్తనం క్వింటాలు ధర | రూ.50వేలు |
| ఎకరా సాగు ఖర్చు | రూ.లక్ష |
| ఎకరా విస్తీర్ణంలో విత్తన పత్తి దిగుబడి | 7 - 8 క్వింటాళ్లు |
| రైతుకు ఆదాయం | రూ.2.50 లక్షల నుంచి రూ.3.50 లక్షలు |

మడకశిర: విత్తన పత్తికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఏటేటా ధరలు పెరుగుతుండటం రైతులకు కలిసి వస్తోంది. సరిహద్దులోని కర్ణాటక రాష్ట్రం శిర, హిరియూర్, పావగడతో పాటు ఏపీలోని మడకశిర నియోజకవర్గంలో విత్తన పత్తి సాగవుతోంది. ఖరీఫ్‌లో ఎక్కువగా.. రబీలో ఓ మోస్తరుగా పంట పెడతారు. ప్రస్తుత ఖరీఫ్‌లో ఒక్క మడకశిర నియోజకవర్గంలోనే 1,187 హెక్టార్ల విస్తీర్ణంలో పత్తి సాగయ్యింది.

**విత్తన పత్తి సాగు ఇలా..**

విత్తనాలను ఉత్పత్తి చేయడానికే రైతులు విత్తన పత్తి సాగు చేస్తారు. పంట కాలం దాదాపు 4 నెలలు ఉంటుంది. ఆడ, మగ మొక్కలను వేర్వేరుగా సాగు చేస్తారు. సాగు చేసిన రెండు నెలల తర్వాత క్రాస్ ప్రక్రియ మొదలు పెడతారు. మగ చెట్ల పూలలోని పొడిని ఆడ చెట్లలోని పూలకు క్రాస్ చేస్తారు. ఇలా 50 రోజుల నుండి 60 రోజుల వరకు క్రాస్ చేస్తారు. ఆ తర్వాత విత్తన పత్తి పండుతుంది. విత్తన పత్తిని కోసి ఎండకు ఆర బెడతారు. ఇలా ఆర బెట్టిన విత్తన పత్తిని మిల్లుకు తరలించి పత్తి నుంచి విత్తనాలను వేరు చేస్తారు. విత్తనంతో పాటు రైతులు పత్తిని కూడా అమ్ముకుని ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

**రైతులకు అడ్వాన్సులు..**

విత్తన పత్తి సాగు చేసే రైతులకు మిల్లుల యజమానులు ముందుగానే అడ్వాన్సులు చెల్లిస్తారు. సాగుకు విత్తనాలను కూడా వారే సరఫరా చేస్తారు. ఎరువులు, మందులు, కూలీల ఖర్చుకు ఎకరాకు అడ్వాన్సు రూపంలో రూ.50 వేలు చెల్లిస్తారు. డ్రిప్ సౌకర్యం కోసం రైతులకు ఆర్థిక చేయూతనందిస్తారు. పంటను మిల్లుకు తరలించి విక్రయించినప్పుడు అడ్వాన్సును మినహాయించి.. మిగిలిన డబ్బును రైతుల ఖాతాల్లోకి జమ చేస్తారు.

**కూలీలకు ఉపాధి..**

విత్తన పత్తి సాగు వేలాది మంది కూలీలకు ఉపాధి కల్పిస్తోంది. ఎకరా విస్తీర్ణంలోని విత్తన పత్తి పంటకు క్రాస్ చేయడానికి రోజూ ఆరుగురు ఆడ కూలీలు అవసరమవుతారు. ఇలా రెండు నెలల (60 రోజులు) పాటు క్రాస్ ప్రక్రియను కొనసాగించాల్సి ఉంటుంది. ఎకరా విస్తీర్ణంలోని పంటకు క్రాస్ చేయడానికి రెండు నెలలకు 360 మంది ఆడ కూలీల అవసరం ఉంటుంది. ఇలా నియోజకవర్గంలో 1,187 హెక్టార్లలోని పంటను క్రాస్ చేయడానికి వేలాది మంది ఆడ కూలీల అవసరం ఉంటుంది. రోజు కూలీ రూ.300 చెల్లిస్తారు. ముందుగానే రైతులు ఆడ కూలీలకు అడ్వాన్స్‌లు చెల్లిస్తారు. కూలీలకు రెండు నెలల పాటు ఉపాధి దొరుకుతుంది.

**క్వింటా పత్తి విత్తనం ధర రూ.50 వేలు..**

జిన్నింగ్ మిల్లుల యజమానులు సాగు సమయంలోనే పత్తి విత్తనాల ధర నిర్ణయిస్తారు. ఈ ఏడాది క్వింటా పత్తి విత్తనాల ధర రూ.50 వేలుగా ఫిక్స్ చేశారు. గత ఏడాది రూ. 35 వేలు ఉంది. ఈ ఏడాది ఆ ధరపై రూ.15 వేలు పెరిగింది. దీంతో విత్తన పత్తి సాగు వైపు రైతులు ఎక్కువగా మొగ్గు చూపారు. విత్తనాలను వేరు చేసిన తర్వాత వచ్చే పత్తికి కూడా ధర పెంచారు. క్వింటా పత్తి ధర రూ.20 వేలుగా నిర్ణయించారు. ఎకరాకు 5 క్వింటాళ్ల వరకు పత్తి లభిస్తుంది. పత్తి విక్రయం ద్వారా కూడా రైతులకు ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం ఉంటుంది.

### లాభదాయకమైన పంట



విత్తన పత్తి సాగు లాభదాయకంగా మారింది. ఖర్చులు పోను ఎకరాకు రూ. 3లక్షల వరకు ఆదాయం వస్తుంది. మిల్లు యజమానులే సాగుకు అవసరమైన పెట్టుబడులను అడ్వాన్సు రూపంలో అందిస్తారు. దీంతో సాగుకు ఆర్థిక ఇబ్బందులు ఉండవు. విత్తనం ద్వారా ఆదాయం రావడమే కాకుండా విత్తనాలు తీసిన తర్వాత మిగిలిన పత్తి నుంచి కూడా అంతో ఇంతో ఆదాయం సమకూరుతుంది.

– నాగరాజు, రైతు, టీడీపల్లి, రొళ్ల మండలం

### విత్తన పత్తి దిగుబడి భేష్



ఈ ఏడాది విత్తన పత్తి దిగుబడి చాలా బాగుంది. గతంలో ఎన్నడూ ఇంత బాగా దిగుబడి లభించలేదు. ఈసారి వర్షాలు తక్కువగా రావడంతో దిగుబడి పెరగడానికి అవకాశం ఏర్పడింది. ఎకరాకు 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు పత్తి విత్తనాల దిగుబడి లభించనుంది. ధరలు కూడా ఆశాజనకంగా ఉంది. ఆర్థికంగా నిలదొక్కుకోగలం.

– చిత్తయ్య, రైతు, జీజీ హట్టి, రొళ్ల మండలం

### వివాహిత బలవన్మరణం



మృతురాలు రేణుక

పుట్లూరు: బాలాపురం గ్రామానికి చెందిన రేణుక (28) అనే వివాహిత శనివారం కర్నూలు జిల్లాలో ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుట్లూరు మండలం బాలాపురానికి చెందిన రేణుకకు ఇదే గ్రామానికి చెందిన గురుదేవ్‌తో వివాహమైంది. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తకు దూరంగా.. తన తండ్రి పెద్దయ్య వద్ద ఉంటోంది. వారం రోజుల క్రితం కర్నూలు జిల్లా కొలింగుండ్ల మండలం తుమ్మల పెంటలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. అక్కడ అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈమె మృతదేహాన్ని బాలాపురం గ్రామానికి తీసుకరాగా విషయం తెలుసుకున్న ఎస్ఐ హేమాద్రి జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కొలింగుండ్ల పోలీస్ స్టేషన్‌కు కేసును బదిలీ చేశారు.

### పావగడ వాసి ఆత్మహత్య



సంతోష్‌కుమార్ మృతదేహం

పెనుకొండ రూరల్/ పావగడ: పెనుకొండ మండలం గొల్లపల్లి రిజర్వాయర్‌లోకి దూకి పావగడ వాసి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం పావగడలోని వినాయకనగర్‌లో సంతోష్‌కుమార్(60), భాగ్యలక్ష్మి దంపతులు నివాసముంటున్నారు. తాలూకాలోని గంగసాగరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భాగ్యలక్ష్మి హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. సంతోష్‌కుమార్ పట్టణంలో ఇంగ్లిష్ ట్యూషన్‌తో పాటు కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నాడు. వీరి కుమారుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగి. శనివారం ఉదయం భార్యను పాఠశాలకు వదిలిన సంతోష్‌కుమార్.. అక్కడి నుంచి గొల్లపల్లి రిజర్వాయర్ వద్దకు చేరుకున్నాడు. అక్కడ సెల్ఫీ తీసుకుని కుమారుడికి వాట్సాప్‌లో పంపించాడు. ఆ తర్వాత నుంచి సెల్‌ఫోన్ పనిచేయలేదు. అనుమానం వచ్చిన కుమారుడు రిజర్వాయర్ వద్ద సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించగా రిజర్వాయర్‌లో పడి చనిపోయినట్లు గుర్తించారు. నీటిలోంచి మృతదేహాన్ని వెలికి తీయించారు. అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడి ఉంటాడని పెనుకొండ ఎస్ఐ రాజేష్ తెలిపారు. వర్టికో (వంగి చూస్తే చెవి దగ్గర మంట పుట్టి తల తిరిగే) వ్యాధి కారణంగా నీటిలోకి పడిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### బోధనేతర పనులు వద్దు



కుమ్మరవాండ్లపల్లి పాఠశాల వద్ద సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న ఎస్టీయూ నాయకులు

కదిరి అర్బన్: ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కల్పించవద్దని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన కదిరి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలల్లో పర్యటించి ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు జన గణన తప్ప మరెలాంటి పనులూ చేయించకూడదన్నారు. డిజిటల్ అసిస్టెంట్‌లు చేయాల్సిన పనులన్నీ తమకు అప్పగిస్తే బోధన కుంటుపడుతుందన్నారు. బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాప్‌లను రద్దు చేసి.. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్, సుధాకర్, వీరమహేశ్వర్, రాజగోపాల్‌రెడ్డి, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

### పక్కాగా వైద్య సేవల నమోదు



రికార్డులను పరిశీలిస్తున్న వైద్యాధికారులు

పుట్టపర్తి అర్బన్: వైద్య సేవలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య పర్యవేక్షణాధికారి కేసీ కుళ్లాయప్పనాయక్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లిలో జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం అధికారి కళాధర్, డేటా మేనేజర్ సుబ్బారావుతో కలిసి పర్యటించారు. గ్రామస్తులకు అందుతున్న వైద్య సేవలు, వివరాల నమోదుపై ఆరా తీశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, కిశోర బాలికలు ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నగేష్, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మీ నరసమ్మ, కార్యకర్త నాగజ్యోతి, చెన్నక్రిష్ణమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

- జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు



నాగేంద్రమ్మ సాగు చేసిన పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు

బత్తలపల్లి: ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి తగ్గి దిగుబడులు పెరుగుతాయని, తద్వారా రైతుకు ఆదాయం వస్తుందని జిల్లా వ్యవసాయాధికారి (డీఏఓ) సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని గంటాపురం గ్రామంలో రైతు నాగేంద్రమ్మ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు నాగేంద్రమ్మతో మాట్లాడారు. పెట్టుబడి, దిగుబడుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీజామృతం, ద్రవ జీవామృతం, బ్రహ్మాస్త్రం తయారీ, వినియోగంపై ఆరా తీశారు. అనంతరం డీఏఓ మాట్లాడుతూ, రైతులు మిశ్రమ పంటలను సాగు చేయడం ద్వారా అదనపు లాభాలు గడించవచ్చన్నారు. మంచి ఆహారాన్ని సమాజానికి అందించాలంటే ప్రకృతి వ్యవసాయం ఒక్కటే మార్గమన్నారు.

**ప్రతి రైతూ పంట నమోదు చేయించుకోవాలి**

ప్రభుత్వం నుంచి సబ్సిడీ, పంటల బీమా పొందాలంటే రైతులందరూ విధిగా ఈ–క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు సూచించారు. పంట నమోదు వల్ల భవిష్యత్‌లో గిట్టుబాటు ధరకు పంటను విక్రయించవచ్చన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగితే పరిహారం మంజూరుకు ఇబ్బందులు ఉండవన్నారు. జిల్లాలో ఇప్పటికే వరి నాట్లు పూర్తయ్యాయని, ముందస్తు నాట్లతో నవంబర్, డిసెంబర్‌లలో వచ్చే తుపానుల నుంచి పంటలను కాపాడుకోవచ్చన్నారు. డీఏఓ వెంట మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సాక్షి సండే క్లాసిఫైడ్స్

**EDUCATION**

**మహాలక్ష్మి ITI**

■ ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, ప్లంబర్ ట్రేడ్‌లకు 3rd ఫేజ్ అడ్మిషన్స్ Extension డేట్ : 26-09-2024. సంప్ర: రాచంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్: 99893 76326, ATP. [A-1360]

**ADMISSIONS**

■ B.Sc (MLT), BPT (ఫిజియోథెరపీ) కి గవర్నమెంట్ సీట్స్ కలవు. ఫ్రీ ఎడ్యుకేషన్. అర్హత :ఇంటర్ లో Bi.PC పాస్ (లేదా) ఒకేషనల్ గ్రూప్ తో పాటు బ్రిడ్జి కోర్స్ పాస్ అవ్వాలి. సంప్ర: G.మురళి, 9030661651 అనంతపురం [A-1358]

**REAL ESTATE**

**ప్లాటు అమ్మబడును**

■ అనంతపురము నగరం, PVKK ఇంజనీరింగ్ కాలేజ్ మెయిన్ గేట్ దగ్గర వెంటనే ఇల్లు కట్టుకోవడానికి అనువైన తూర్పు ఫేస్ 30x58 ప్లాట్ అమ్మబడును. సంప్ర : 9951944588. [A-3332]

**PLOTS FOR SALE**

■ శ్రీ వెంకటేశ్వర టౌన్ షిప్ లో, రెసిడెన్షియల్ / కమర్షియల్ ప్లాట్లు తక్కువ ధరలో, డెవలప్‌మెంట్స్ తో, EMI తో కలవు. మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Cell : 7997774369. [A-1355]

**HOTEL FOR LEASE**

■ అనంతపురం టౌన్, టవర్ క్లాక్ దగ్గర, న్యూ టౌన్ కూరగాయల మార్కెట్ ప్రక్కన, రన్నింగ్ లో ఉన్న హోటల్ లీజ్ / రెంట్ కి ఇవ్వబడును. సెల్: 9000223306. [A-1357]

**HOUSE FOR SALE**

■ 4 Bedded Duplex House for Sale. 1 k.m. Away from S.K.University, Behind Irani Chai Mahal, Itukalapalli. Contact: 9866425337, 7989995279. [A-784688]

**TO-LET**

■ అనంతపురం విజయనగర్ కాలనీ, 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు ముఖం, హౌస్ నెం. 28-4-385, విజిటర్ రూమ్స్, కార్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9611736732 [C-800073]

**LAND FOR LEASE**

■ (1) ATP టౌన్, NH.44 బైపాస్ రోడ్డుకు, ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా, 107' వెడల్పు x 200' పొడవు గల 18 సెంట్లు ప్లాటు. (2) పెనుకొండ, కియా కంపెనీకి 3 కి.మీ. గుట్టూరు దగ్గర, హైవే ఫేసింగ్, రైల్వే లైన్ వెనుక, షెడ్స్‌కు అనువైన 20 ఎకరాలు (3) పెనుకొండ, కియా కంపెనీకి 2 కి.మీ. దగ్గరలో ల్యాండ్స్, స్కూల్స్ & గోడౌన్స్‌కి లీజుకు కలవు. సెల్ : 9949446868. [A-1359]

**SERVICES**

**రెడ్డీస్ వివాహవేదిక "బంధం"**

■ Bandham - Reddy మాట్రిమోని, మీరు కోరుకున్న వధూవరుల సంబంధాల్ని మీ ముంగిటకు తెచ్చే ఏకైక వివాహ వేదిక "బంధం". సెల్ : 80992 45999. [A-1336]

**VASTHU**

■ మీ ఇల్లు చూసి అంత కొలచి వాస్తు మార్పులు చెప్పబడును. కొత్త ఇంటి ప్లానులు 100% గ్యారంటీ ఇవ్వబడును. మీఇల్లుపూర్తయ్యే వరకు అందుబాటులో ఉండగలము. గౌరు వాస్తు యం. మస్నెయ్య9640964570 [G-782813]

**BUSINESS OFFER**

■ స్త్రీ/పు.రూ.1-5 లక్షల పెట్టుబడితో మీ ఆఫీస్ /మీవద్ద నుండే ఫుడ్‌ప్రొడక్ట్స్ తయారు చేస్తూ/స్టాక్ పాయింట్స్/ బిజినెస్ ఫ్రాంచైజ్ నిర్వహిస్తూ, ప్రతినెల రూ.50,000 ఆపైన ఫిక్స్‌డ్ సంపాదన పొందండి ! 7013544075, 7842877904. [H-782717]

■ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతి నెలా ఆదాయం కావాలా? మీ దుకాణంకి ప్రచార ప్రకటనలు జోడి చేసి ప్రతి నెలా 7000/- ఇస్తాము. Contact Numbers: 9948000374, 9948000373 [H-1241126]

**WANTED**

■ WANTED TELE CALLERS for Vision 195 Carrier Solutions, Anantapur. Contact : 8074785499. [A-784693]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ.18K. Ph:9640528899, 9640648899. [H-796278]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో నర్సులు, కాంపౌండర్స్, వార్డ్ బాయ్స్, ఆయాలు, లేడి సూపర్‌వైజర్స్ భార్యభర్తలు కావలెను.Ph: 9391036931, 9246585901 [HA-14711]

■ మార్కెటింగ్ లో అనుభవం గల కనీసం 10th క్లాస్ వరకు చదివిన 25సం॥ నుండి 60 సం॥ వరకు గల స్త్రీ/పురుషులు కావలెను. వెంటనే సంప్రదించండి: 7780117898. [A-1349]

■ VRA పెస్ట్ కంట్రోల్ నందు జిల్లా వ్యాప్తంగా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఏదైనా డిగ్రీ, # రిలయన్స్ డిజిటల్ ప్రక్కన, సుభాష్ రోడ్, ATP. సంప్ర: 7207799028, 8977799028. [A-1356]

■ అనంతపురములో బాయ్స్ హాస్టల్‌కు ఫుల్ టైమ్ పనిచేయుటకు వార్డెన్ కావలెను. లాడ్జింగ్ + బోర్డింగ్ సదుపాయం కలదు. వెంటనే సంప్ర : 6305387296. [A-784694]

■ వర్కర్స్ కావలెను. మనం తాటి బెల్లం కాఫీ కేఫ్, తపోవనం, ATP నందు టీ కేఫ్‌లో, టీ సప్లయ్ చేయడానికి వర్కర్స్ కావలెను. డ్యూటీ : 8 గంటలు. జీతం : 10 వేలు. సెల్ : 8886868095. [A-784695]

■ మయూరి టైల్స్ & శానిటరీ షోరూం కొరకు, అనుభవం కల సేల్స్ పర్సన్స్ కావలెను. జీతం : 15 వేలు + ఇన్సెంటివ్స్. # బళ్ళారి రోడ్డు, సాయి బాబా గుడి దగ్గర, అనంతపురము. 9848189744 [A-784696]

■ జయలక్ష్మి మారుతి సుజుకి త్వరలో ప్రారంభం కానున్న కార్ షో రూమ్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ హిందూపురం, ధర్మవరం, కదిరి ప్రాంతాలకు కావలెను, Q: డిగ్రీ. జీతం: 14వేలు + ఇన్సెంటివ్స్ + TA & DA ఇవ్వబడును. సెల్ : 9154255330. [A-1361]

■ అనంతపురము మరియు సత్యసాయి జిల్లాలలో ప్రముఖ Two Wheeler Finance నందు పనిచేయుటకు Collection Executives కావలెను మరియు Hindupur లో పని చేయుటకు Tele Callers కావలెను. సంప్రదించండి : సెల్ : 8074853335. [A-1354]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

4 లైన్లు రూ. 270/- | అదనపు లైను రూ. 60/-

ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADEPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185


### టీడీపీ నాయకుల అత్యుత్సాహం



ఖాళీగా ఉన్న జెండా దిమ్మె

సోమందేపల్లి: గుడిపల్లిలో ఇటీవల ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను శనివారం రాత్రి టీడీపీ నాయకులు తొలగించారు. ఇదే రోజు మంత్రి సవిత గ్రామంలో పర్యటించారు. ఈ సమయంలో టీడీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించి జెండా తొలగించారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

### పూలు.. ధర లేక దిగాలు!



సతీష్ నాయుడు పొలంలో విరగబూసిన కనకాంబరాలు



పొలంలో బంతిపూలు కోస్తున్న రాము దంపతులు

పండించిన పంటకు ఎప్పుడు మంచి ధరలు అందుతాయో.. ఎప్పుడు హఠాత్తుగా పడిపోతాయో తెలియడం లేదు. నిన్న బాగా ఉన్న రేట్లు.. నేడు ఉంటాయో లేదో కూడా ఊహించడం కష్టంగా మారింది. శ్రీసత్యసాయి జిల్లా ఎర్రాయపల్లికి చెందిన సతీష్ నాయుడు, సంజీవపురం గ్రామానికి రాము తమ పొలాల్లో కనకాంబరాలు, బంతిపూలు సాగు చేస్తున్నారు. పొలంలో పూలు విరగ బూయడంతో రైతులు ఎంతో సంతోషపడ్డారు. అయితే, ఇదే సమయంలో మార్కెట్లో ధరలు లేకపోవడం వారిని నిరాశకు గురి చేస్తోంది. కేజీ కనకాంబరాలు రూ.200 నుంచి రూ.250 పలుకుతుండగా, బంతి పూలు కేజీ రూ.40 నుంచి రూ.50 పలుకుతున్నాయి. ప్రస్తుతం నష్టాలకు పూలను విక్రయించాల్సి వస్తోందని, నవరాత్రులకైనా మంచి గిరాకీ రావాలని సతీష్ నాయుడు, రాము ఆకాంక్షిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం

### పశువులను వధిస్తున్న నలుగురి అరెస్ట్



పశు మాంసం తరలిస్తున్న ఆటోను పట్టుకున్న పోలీసులు

గోరంట్ల: పులేరు సమీపంలోని రిజ్వాన్, బాబాకు చెందిన పొలంలో అక్రమంగా పశువులను వధిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పశువులను వధించి, మాంసాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి అనధికారక వధశాలపై దాడి చేశారు. రెండు ఆటోల్లోని పశుమాంసాన్ని పట్టుకొన్నారు. అనుమతులు లేకుండా పశువులను వధిస్తున్న గోరంట్లకు చెందిన దస్తగిరి, అల్లాబకాస్, సల్మాన్, ఫైరోజ్‌లను అరెస్టు చేశారు. పొలం యజమానులతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

### బాల, బాలికల ఫుట్‌బాల్ జట్ల ఎంపిక



ఎంపికైన జిల్లా బాలికల జట్టు



ఎంపికైన జిల్లా బాలుర జట్టు

హిందూపురం టౌన్: పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో శనివారం జిల్లాస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య ఫుట్‌బాల్ అండర్–19 బాల, బాలికల ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లను ఎంపిక చేశారు. అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి, పీడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా వీరిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు త్వరలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో పాల్గొంటాయని కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ హెచ్‌ఎం సామ్రాజ్యం, పీడీ లోక్‌నాథ్, విలియమ్స్, ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సలీం, ఆర్డీటీ కోచ్ అంజలి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


Karur Vysya Bank | కరూర్ వైశ్యా బ్యాంక్

డివిజనల్ కార్యాలయం, డోర్ నెం.6-8-1250, మొదటి అంతస్తు, ప్రియ టవర్స్, ఎన్జీవోస్ కాలనీ, కె.టి.రోడ్డు, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి - 517501

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూలు 8(1)) ప్రకారం జారీ చేయబడినది

[illegible] ... తేది.29-12-2023 ... డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

ఋణగ్రహీత : 1. శ్రీమతి టి.వెంకటలక్ష్మి, (ఖాతా నెం.4865791000000126) [illegible] అనంతపురం-515561

హామీదారు : 2. శ్రీ రామచంద్ర ... [illegible] అనంతపురం-515561

[illegible] 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం రూ.7,06,976/- [illegible]

[illegible] తేది.20-09-2024 న స్వాధీన పరచుకున్నారని [illegible]

[illegible] తేది.03-09-2024 నాటికి రూ.7,80,478/- [illegible] తేది.04-09-2024 నుండి [illegible]

స్థిరాస్తుల వివరములు

[illegible]

ప్రదేశం : కదిరి
తేది : 20.09.2024

సం/- అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్